తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రక్షం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

17 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 123

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## హైకోర్టు ఆదేశాలతో ఏపీకి ఐఏఎస్ అధికారులు

- ఇన్‌చార్జులను నియమించిన తెలంగాణ ప్రభుత్వం
- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబరిదికి అదనపు బాధ్యతలు

హైదరాబాద్,

తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఛార్జిలను నియమించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్ అయ్యారు. టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా,

-మిగతా 3 లో

# కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం



సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం

- కేబినెట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు
- ఓ మహిళా మంత్రికి అవకాశం ఇచ్చిన సీఎం
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని డిజిపికి సీఎం ఆదేశాలు
- సీఎం పదవి ముళ్ల కిరీటం లాంటిదన్న ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్,

జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం

-మిగతా 3 లో

## జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర



- పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసింది
- కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ,

తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు

-మిగతా 3 లో

## కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

- రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ,

మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు

-మిగతా 3 లో



## హర్యానా సీఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

- గవర్నర్ దాత్తాత్రేయను కలిసిన,సైనీ అమిత్ షా
- నేడు సైనీ ప్రమాణ స్వీకారానికి బీజేపీ నిర్ణయం

చండీగఢ్,

హర్యానాలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీని రెండోసారి ముఖ్యమంత్రి కొనసాగించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం, ఇందుకు అనుగుణంగా బీజేపీ శాసనసభా పక్షం బుధవారం ఉదయం త

-మిగతా 3 లో

# రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు



- రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500 కోట్లు
- ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్,

రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80 వేల కోట్లు ఎవరి

-మిగతా 3 లో



## వాయుగుండంతో తెలంగాణకు అలర్ట్

నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్,

:బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర అంచనాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలను ప్రజలను అలర్ట్ చేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అప్రమత్తం

-మిగతా 3 లో



# ఇక హైడ్రాకు ఫుల్ పవర్స్

- జీహెచ్ఎంసీ చట్టంలోని పలు అధికారాలు బదిలీ
- ఇతర శాఖలతో సర్దుబాటు లేకుండా నేరుగా చర్యలు
- జీవోలో 374 బి చేర్చిన సర్కార్
- అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు ఇక నోటీసులు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,

మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం

-మిగతా 3 లో

## డీ ఫాల్టర్లకు ధాన్యం కేటాయించం



తరంగాలు-హైదరాబాద్

డీ ఫాల్టర్లకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై సబ్ కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ డీఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. వారి విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సన్న వడ్లు 100 కేజీలు మిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందనీ, 100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని మిల్లర్లు తెలిపారు. రవాణా, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబులు ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, జీఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నైజీరియాలో గ్యాసోలిన్ ట్యాంకర్ పేలి 140మంది మృతి




తరంగాలు-అబూజా:

నైజీరియాలో గ్యాసోలిన్ ట్యాంకర్ బోల్తా పడి పేలుడు సంభవించిన ఘటనలో 140మంది మరణించారు. మరో 50మంది గాయపడ్డారని పోలీసులు బుధవారం తెలిపారు. ట్యాంకర్ బోల్తా పడిన వెంటనే రోడ్డుపై పడిన చమురును తీసుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు పరుగులు తీశారు. జిగవా రాష్ట్రంలోని మజియా పట్టణంలో అర్ధరాత్రి దాటిన వెంటనే ఈ ప్రమాదం సంభవించింది. హైవేపై వెళుతుండగా వాహనంపై డ్రైవర్‌కు పట్టుతప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసు ప్రతినిధి లావాన్ ఆదమ్ తెలిపారు. నైజీరియాలో ఇటువంటి ప్రాణాంతకమైన ట్యాంకర్ ప్రమాదాలు చాలా సర్వసాధారణం. చాలాచోట్ల ట్రాఫిక్ నిబంధనలను పాటించరు. పైగా సరుకు రవాణాకు సమర్ధవంతమైన రైల్వే వ్యవస్థ వంటి ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో పరిస్థితి మరింత భయంకరంగా వుంటుంది. ట్యాంకర్ బోల్తా పడిన వెంటనే పెద్ద ఎత్తున పేలుడు సంభవించి, మంటలు చెలరేగి ఆ ప్రాంతమంతా అలుముకున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

## గుండెపోటుతో చిన్నారి మృతి

-కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు

తరంగాలు-కరీంనగర్,



కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కళ్లేదుటే ఐదేళ్ల చిన్నారి గుండెపోటుకు గురై విగతజీవిలా పడిపోయింది. ఈ దృశ్యం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర య్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రాజు, జమున దంపతులకు ఉక్కులు(5) అనే కుమార్తె ఉంది. ఏకైక సంతానం కావడంతో బాలికను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే ఎప్పటిలాగానే మంగళవారం ఉదయం నిద్రలేచిన బాలిక కాసేపు ఆడుకుంది. కాసేపటి తర్వాత తనకు కళ్లు తిరుతున్నాయనే విషయాన్ని తల్లికి తెలియజేసింది. అయితే బాలికను తల్లి జమున స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడి వైద్యులు పరీక్షించి వెంటనే హన్మకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో హుటాహుటిన తల్లిదండ్రులు చిన్నారిని తీసుకుని హన్మకొండ ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే వైద్యులు పరీక్షిస్తుండగానే ఉక్కులు మృతి చెందింది. బాలిక గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉక్కులుకు పుట్టినప్పటి నుంచే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించలేకపోయాని డాక్టర్లు తెలిపారు. ఆ సమస్యల వల్ల చిన్నారికి గుండెపోటు వచ్చి ఉంటుందని వెల్లడించారు. మ కుమార్తె ఉక్కులు మృతిచెందిందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. అల్లారుముద్దుగా పెంచుకుంటున్నామని, కుమార్తె ఇక లేదనే విషయాన్ని ఎలా తట్టుకోవాలంటూ గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఉక్కులు మరణవార్తతో జమ్మికుంటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మేం తీసుకున్న రుణాలు రూ.49,618 కోట్లు

**- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, వడ్డీలకు రూ.56,440 కోట్లు చెల్లించాం**

**- కావాలంటే లెక్కలు చూసుకో : మాజీమంత్రి కేటీఆర్ కు డిప్యూటీ సీఎం భట్టి కౌంటర్**




తరంగాలు-హైదరాబాద్

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో (ఈ నెల 15 వరకు) తీసుకున్న మొత్తం రుణాలు రూ.49,618 కోట్లని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బీఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పాత అప్పులు, వడ్డీల కోసమే ఇప్పటి వరకు రూ.56,440 కోట్లు చెల్లించినట్టు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, చేపట్టిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాజీమంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఘాటుగా సమాధాన మిచ్చారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు చేసిన అప్పులు, ఖర్చు తదితర అంశాలను భట్టి విక్రమార్క ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయితీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్‌షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్టు తెలిపారు.

# కుల గణన కాదు..ప్రజలను ఏకం చేయాలి

-దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి

-ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం



తరంగాలు-న్యూఢిల్లీ

కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కని పిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటం గాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో

మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ది చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు, దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న

సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం. కులమతాలు వారి ఆచార వ్యవహారాలు ఇంటికే పరిమితం కావాలి. చట్టం ముందు అంతా ఒక్కటే అన్న భావనరావాలి. అంటే ఉమ్మడి పౌరస్మృతి ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. భారత దేశ సమగ్రతను, సమ భావాన్ని గౌరవించే వాళ్ళందరూ ఏకోన్ముఖంగా పౌరస్మృతిని కోరాల్సిందే. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత దేశాన్ని ఐక్యంగా ఉంచాలని చేస్తున్నప్రయత్నాలకు అడుగడున్నా అడ్డుకుంటున్నారు. రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని గగ్గోలు పెడుతున్నారు. వీరి మాటలు పట్టించుకుని ఉంటే కాశ్మీర్‌లో 370 రద్దయ్యేది కాదు. ఎందుకంటే వారికి ఓట్లు తప్ప దేశం గురించి పట్టదు. దేశాన్ని ఎందుకు విడదీశారో..మతప్రాతిపదిక ఎందుకు ఆ పనిచేశారో చర్చ చేయరు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ఏకభావన రావాలి. సమాన హక్కులు ఉండాలి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పాదుకొల్పాలి. ఇంకా పేదలను పేదలుగా, మైనార్టీలను ఇంకోరకంగా చూసే సంస్కృతి పోవాలి. దానిని వదిలి కులగణన చేయాలన్న తీరు సరికాదాఉ. ప్రతి ఒక్కరూ మనమంతా ఒక్కటే అన్న భావన కోసం చేసే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా స్వాగతించాల్సిందే. ప్రజా వ్యతిరేక చర్యలను రెచ్చగొడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని దూరం చేయాలి. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం భారత ప్రజల మధ్య ఉన్నది. అది ఇక నిరంతరంగా సాగాలి. జాతీయోద్యమంలో చీలిక తెచ్చేందుకు బ్రిటిష్ పాలకులు విభజించి పాలించు సూత్రంలో భాగంగా భారతీయ ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది. రాజకీయ నాయకుల పుణ్యమా అని నేటికీ అదే కొనసాగు తోంది. అది పోవాలంటే ప్రజలంతా ఒక్కటే అన్న భావన రావాలి. ప్రజల్లో చట్టాల పట్ల గౌరవం ఉండాలి. నీకో చట్టం..నాకో చట్టం అన్న భావన ఉండరాదు. ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రత కాపాడుకోవడానికై

అన్ని మతాలను సమభావనతో చూసేలా చట్టాలు ఉండాలి. మతాల ఆధారంగా చట్టాలు ఉండరాదు. ప్రజల ఆధారంగా చట్టాలు ఉండాలి. రాజకీయ పార్టీలు కళ్లు తెరవకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఈ విషయం లో రాజకీయ పార్టీలను నిలదీయాలి.

# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

**కనీస మర్యాద పాటించడంలో విఫలం**

**అధికారం లేకపోతే బయటకు రాని వైనం**



తరంగాలు-హైదరాబాద్,

కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ది తప్ప మరోటి కాదు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌధం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే. ప్రజల తీర్పు పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నా...అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకోసం పోరాడే నేతగా నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. విపక్ష నేతగా తన బాధ్యతను నిర్వహించాలి. మంచి సలహాలు ఇచ్చి తెలంగాణ అభివృద్దిలో భాగం కావాలి.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

(మొదటి తరువాయి)



11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది.శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝుళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపీల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ.. ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని.. జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# హర్యానా సీఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

(మొదటి తరువాయి)

జరిపిన సమావేశంలో ఆయన పేరును ఏకగ్రీవంగా సభ్యులు ఆమోదించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్‌షా, నయబ్ సింగ్ సైనీ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కద్యాన్, రాజేష్ దూన్‌లు కూడా గవర్నర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు. దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్‌లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ గురువారంనాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. 90 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లు గెలుచుకుని మెజారిటీ మార్క్ (46)ను సునాయాసంగా దాటేసింది. కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది.

# రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు



(మొదటి తరువాయి)

జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా? కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేశామన్నారు. తెచ్చిన అప్పులతో దశాబ్దాల కష్టాలు తీర్చామన్నారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. నెలల పాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్లు ఏం చేశారని నిలదీశారు. రాష్ట్రంలో సంపద సృష్టించే ప్రయత్నం చేయకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అప్పులు రాష్ట్ర భవిష్యత్ కే పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇక హైడ్రాకు ఫుల్ పవర్స్

(మొదటి తరువాయి)



కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించ బోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

# హైకోర్టు ఆదేశాలతో ఎపీకి ఐఎఎస్ అధికారులు

(మొదటి తరువాయి)

మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా ఇలంబరిది, పురావస్తు శాఖ డైరెక్టర్‌గా ఎన్. శ్రీధర్, విద్యుత్ శాఖ కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టియానా, ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా శ్రీదేవి ఇన్ ఛార్జ్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారు ఏపీకి వెళ్లాలంటూ డీవోపీ ఆదేశాలు జారీ చేసింది. అయితే తమను తెలంగాణలోనే కొనసాగించాలంటూ వారంతా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. డీవోపీ ఆదేశాలు తప్పక పాటించాలంటూ సదరు ఐఏఎస్ అధికారులకు క్యాట్ స్పష్టం చేసింది. దీంతో వారంతా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా క్యాట్ ఆదేశాలను పాటించాల్సిందేనంటూ హైకోర్టు క్లియర్ చేస్తూ ఆదేశించింది. ఈ నేపథ్యంలో సదరు ఐఏఎస్ అధికారులంతా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లారు. దీంతో తెలంగాణలో సదరు ఐఏఎస్ అధికారులు నిర్వహిస్తున్న కీలక శాఖలకు ఇన్ ఛార్జ్‌లుగా ప్రభుత్వం నియమించింది.

# జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర

(మొదటి తరువాయి)

చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిసూస్తోంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైల్లో పెట్టారు. ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో అతిషిని ముఖ్యమంత్రిని చేశారు.

# కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

(మొదటి తరువాయి)

రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీఘా%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

# వాయుగుండంతో తెలంగాణకు అలర్ట్

(మొదటి తరువాయి)

చేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాలకు భారీ నుండి అతిభారీ వర్షసూచన ఉన్నట్లు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఎ÷-లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అశకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం చెన్నైకి 280 కి.మీ, పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతమై.. పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో కదులుతున్నట్లు వెల్లడించింది.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు

**-సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు వంగ శ్రీనివాస్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాట అక్షర సత్యమని అన్నారు . ప్రతి ప్రాణికి ఆహారం ముఖ్యమని ఆహారం లేకపోతే జీవం ఉండదు అని అన్నారు . స్వామి వివేకానంద వారి ఉపన్యాసంలో కూడా ఆకలితో ఉన్న వాడికి ముందు అన్నం పెట్టు తరువాతనే ఏదైనా చెప్పు అన్న మాటలను గుర్తు చేశారు . మనిషి అయినా ఇతర జీవాలు అయినా ఆహారం సరిగ్గా తీసుకోకపోతే ఎదుగుదల ఉండదు అని అన్నారు . ప్రతి ఒక్కరూ కడుపు నిండా ఆహారం తీసుకుంటేనే అందుకు తగ్గట్టుగా పని చేస్తారని అన్నారు . నేటి యువత జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్న తరుణంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు . మంచి బలవర్ధకమైన పోషకాలు పుష్కలంగా వుండే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు .

## సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఏనుగుల నరసింహ ఏకగ్రీవ ఎన్నిక



**తరంగాలు ప్రతినిది/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా ఏనుగుల నరసింహను మండల కార్యదర్శి సిరిపంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మంగళవారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయకార్యదర్శిగా,సల్లిగంజి రాజయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల మల్లేశం,గాజుల వెంకటేశం రుద్రపల్లి లింగయ్య,నరసయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం రోజు బొమ్మలరామారం మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరి వెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి దుర్మరణం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఎర్రావులపాడు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పరిక గోపయ్య (44), తండ్రి సామేలు, వృత్తి కూలి, కులం ఎస్సీ మాల, విద్యుత్ షాక్ కు గురై మరణించాడు. గ్రామంలోని నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో మోటరు పని చేయడం లేదని గోపయ్యను పిలిచి, ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫ్యూజులు వేసేందుకు తీసుకెళ్లాడు. ఈ సమయంలో అపశ్రుతి చోటు చేసుకుని గోపయ్యకు విద్యుత్ షాక్ తగిలింది. ఆ వెంటనే గోపయ్యను మిర్యాలగూడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి గోపయ్య మరణించాడని నిర్ధారించారు. ఈ దుర్ఘటనపై గోపయ్య భార్య రఘునాధ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతునికి భార్య రఘునాధ, ఇద్దరు పిల్లలు సాకేత్ (14), స్వరూప (16) ఉన్నారు.

# వంద శాతం అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు





**-నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4500 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-ప్రతి అధికారి వారంలో రెండు రోజులుగ్రామస్థాయిలో పర్యటించాలి**

**-త్వరలో పినపాక నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పినపాక నియోజకవర్గం లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో 12 లక్షల ఐటిసి నిధులతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని 20 లక్షల ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. అనంతరం మణుగూరు లో గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో కోటి 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 15 అదనపు గదులకు శంకుస్థాపన చేశారు.మణుగూరు పివి కాలనీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా అధికారులసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు అయినటువంటి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు సీసీ రోడ్లు మరమ్మతుల పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయిన పనులు వెంటనే త్వరిత గతిన పూర్తి చెయ్యాలి. మంజూరు కానీ పనులకోసం వెంటనే ప్రత్తిపాదనలు పంపించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసి ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 నుంచి 4500 వరకు పేదల్లో బహు పేదలకు అందించడం జరుగుతుందనిఅన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.ఈ కమిటీలలో ఏడుగురు సభ్యులు కమిటీ మెంబర్లుగా వ్యవహరిస్తారని అన్నారు.లబ్ధిదారుల జాబితాను అతి త్వరలో యుద్ధ ప్రాతిపదికపైన విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నీ ఈ ప్రభుత్వంకు అధికారులు ఒక కన్నైతే ప్రజా ప్రతినిధులు రెండవ కన్నని, మీ బాధ్యత మన బాధ్యత మన అందరి బాధ్యత పేదవాడినీ కూడా ఈ సమాజంలో గర్వంగా, సమానంగా బ్రతికేలా మనందరం కలిసి పని చేస్తేనే అది నెరవేర్చగలమని అన్నారు.అర్హులైన రైతు లందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాము.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రెండు విడుతలలో సుమారు 13,500 కోట్లు మాత్రమేరుణమాఫీ చేసిందని, కానీ ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 26 రోజుల్లోనే సుమారు 18 వేల కోట్లు రుణమాఫీ ఇప్పటివరకు చేసామన్నారు.ఇంకా సుమారు 13,000 కోట్ల రైతు రుణమాఫీ చేయాలని మేము మా సహచర మంత్రులు ఎన్నో వేదికలపైన చెప్పాము.అధికారులుమీ ప్రాంతంలో ఉండే గ్రామాలకు వెళ్ళినప్పుడు అర్హులైన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇంకా కొద్ది కాలంలోనే 13 వేల కోట్ల రుణమాఫీ తప్పకుండా జరుగుతుందని ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం మని తెలియజేయాలన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఇంటికి ఈ ప్రభుత్వం 16,500చొప్పున పరిహారంగా ఇచ్చింది. అదేవిధంగా వరదలు వల్ల పంట నష్టం జరిగిన దానికి ఎకరానికి10000 చొప్పున నష్టపరిహారం చెల్లించిందన్నారు. ఇంకా ఎవరికైతే నష్టపరిహారంవారి వివరాలను అధికారులు సేకరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అధికారి వారంలో రెండు రోజులు విధిగా గ్రామాల్లో పర్యటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డైలాసిస్ యూనిట్లను పెంచాలని, డయాలసిస్ రోగులు నియోజకవర్గం లోనే సేవలు అందించాలని నియోజకవర్గం దాటి డయాలసిస్ సేవలకోసం ఏ ఒక్కరు వేరే చోటకి వెళ్ళకూడదు అని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.పినపాక నియోజకవర్గం లో రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తామన్నారు.పినపాక నియోజకవర్గం లో అసంపూర్తిగా మరమ్మతులకు గురైనటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, పులుసు బొంత ప్రాజెక్టును కూడా ఈ ప్రభుత్వం త్వరత గతినపూర్తి చేసి సుమారు 14 వందల ఎకరాల గిరిజనుల సాగు భూమికి నీరు అందిస్తామని అన్నారు.ప్రభుత్వాధికారులందరూ కచ్చితంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు అందజేసే విధంగా కృషి చేయాలని మంత్రి అన్నారు.అనంతరం గుండాల మండలం కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలకు మరియు కిన్నరసాని బాలుర క్రీడా పాఠశాల కు 10 లక్షల విలువగల నాలుగు అర్చరీ కిట్ లను పంపిణి చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు జిల్లా లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పి డి ఎస్ యు రౌండ్ టేబుల్ సమావేశం

**-పెండింగ్ స్కాలర్షిప్ ఇస్ రాయిబర్స్మెంట్ విడుదల చేయాలి. వక్తల డిమాండ్**

**-ఖమ్మం కేంద్రంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని,విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ & ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణ లు లు డిమాండ్ చేశారు.స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ బకాయిలు 2500 కోట్ల రూపాయలు,రియంబర్స్మెంట్ 4000కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకుండా జప్యం చేస్తున్నారన్నారు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంటే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలోని ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు.డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మూడు రోజుల నుండి నిరవధిక బంద్ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం కలువపోవడం వల్ల విద్యా శాఖలో అనేక సమస్యలు,ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. విద్యాశాఖకు ప్రత్యేకమంత్రిని వెంటనే కేటాయించాలని వారు కోరారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సిఎం దృష్టి పెట్టడంలేదని విద్యా రంగం సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది డిగ్రీ,పీజీ విద్యార్థులు మూడు రోజుల నుండి కళాశాలలు బంద్ ఉండటంతో ఇంటి వద్దే ఉండే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండటం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని కారణంగా నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారు విద్యారంగం పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకుపూనుకుంటామని ఖమ్మం జిల్లా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి,కిరణ్ శౌరి,నవీన్,బొమ్మ సత్య ప్రసాద్,దేర్ కిరణ్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు.ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు టి లక్ష్మణ్, ప్రవీణ్, సుధాకర్, రాజు,సాయి, మన్సూర్,చంద్రశేఖర్,పృథ్వి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లి గ్రామం నుండి మూసీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలి

**-అర్హులైన పేదలందరికి ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి**

**-సిపిఎం డిమాండ్**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో పాల సెంటర్ నుండి మూసీ యేటి వరకు,మరియు వేములకొండ చెరువు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం రాత్రి గోపరాజుపల్లి గ్రామంలో సిపిఎం 11వ గ్రామ శాఖ మహాసభ సిపిఎం సీనియర్ నాయకులు గాజుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా,ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి మూసీ యేటి వరకు రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం ప్రయాణం కొనసాగిస్తారని ప్రస్తుతమున్న మట్టి రోడ్డు గుంతల మయమై రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించిగోపరాజుపల్లి గ్రామంలో పాల సెంటర్ నుండి మూసి యేటి వరకు మరియు వేములకొండ చెరువు వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని,స్మశాన వాటిక ఎదురుగా ఉన్న 4 వ వార్డు కాలనీలో సీసీ రోడ్డును నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు,గ్రామంలో 57 సంవత్సరాలు నిండి అర్హులుగా ఉన్న వృద్ధులందరికీ వృద్ధాప్య పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని,ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లను నిర్మాణం చేసి ఇవ్వాలని చిత్తాపురం-గోపరాజు పల్లి గ్రామాల మధ్యన బీటి రోడ్డు వెంట మూసుకుపోయి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న కంప,పిచ్చి చెట్లను వెంటనే తొలగించాలని, గోపరాజుపల్లి చివారు నుండి దుప్పెల్లి వరకు బీటి రోడ్డు నిర్మించాలని, గ్రామంలోఅర్హులఅందరికీ రైతు రుణమాఫీని చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పిన్ పట్టాలను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం నూతన శాఖ కార్యదర్శిగా ఏనుగుల నరసింహ సహాయ కార్యదర్శిగా సలిగంజి రాజయ్య ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సలిగంజినరసింహ,గాజుల వెంకటేశం, మంద సంజీవ,సలిగంజి మురళీకృష్ణ, గణేష్, గాజుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుల మధ్య విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్, జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో ఆత్మీయుల మధ్య ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యులు అలీ బాబా, ముఖ్యఅతిథిగా హాజరై విష్ణువర్ధన్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కేసముద్రం కౌండిన్య గౌడ సేవా సంఘం సభ్యులు గాడిపెల్లి కృష్ణమూర్తి. ఏనిగ శ్రీకాంత్ రెడ్డి.గుండెల నరేష్ శాలువా కప్పి విష్ణువర్ధన్ ను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అలీబాబా మాట్లాడుతూ పానుగంటి విష్ణువర్ధన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరియు భారత రాజ్యాంగం కల్పించిన సామాన్య ప్రజల హక్కుల పై చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ప్రతి ఒక్కరు కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా .సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు చేయాలని సిఎం కార్యాలయానికి ఉత్తరాలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్తరాలు పంపిణీచేసిన విషయం ప్రస్తుతం ప్రధానంగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ నేతృత్వంలో ఈ చర్య చేపట్టారు. ఆయన మాట్లాడుత,గత మూడు సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువు కొనసాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ ఫీజు బకాయిలను విడుదల చేయాలని, ఇతర విద్యా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఉత్తరాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకోగా, పేద బీసీ విద్యార్థులు విద్యా కోర్సుల పరంగా మరింత శక్తివంతంగా అభివృద్ధి చెందాలని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమైంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలు కూడా ఈ విషయంపై తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి బీసీ విద్యార్థులకు ఈ రీయింబర్స్మెంట్ ద్వారా సహాయపడాలని అశోక్ కోరారు. తిరుమలగిరి అశోక్ వ్యాఖ్యలు: ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేస్తే విద్యార్థుల చదువులో తగిన మద్దతు అందుతుంది. వేలాది కుటుంబాలు ఈ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి ఉన్నాయి, ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాం అని అన్నారు.

## సిగ్లిగార్ (సిక్కులు) నూతన కమిటీ ఏర్పాటు



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని టకా రోడ్డు సిక్కుల బజార్ లో గల గురుద్వారా సాహెబ్ (గుడి) లో బుధవారం రోజునా నల్గొండ జిల్లా వ్యాప్తంగా సిగ్లిగార్ (సిక్కులు) నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కమిటీ నీ జిల్లా వ్యాప్తంగా ఏకగ్రీవంగా సిగ్లిగార్ (సిక్కుల)ను ఎన్నుకోవడం జరిగింది. నల్లగొండ జిల్లా ప్రధాన అధ్యక్షుడిగా సతీ అర్జున్ సింగ్ (మిర్యాలగూడ), ఉపాధ్యక్షుడిగా సతీ సంతు సింగ్ (చిట్యాల) , ప్రధాన కార్యదర్శి సతీ సూరజ్ సింగ్ (మిర్యాలగూడ), సహాయ కార్యదర్శి గా టాంక జస్రత్ సింగ్ (మిర్యాలగూడ),ప్రధాన కోశాధికారిగా బౌండ్ హజర్ సింగ్ (మిర్యాలగూడ) ,గా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మిర్యాలగూడ మన్ సింగ్, జరావర సింగ్, హార్పల్ సింగ్, నానాక్ సింగ్ , సంగత్ సింగ్ ,రాం సింగ్, బార్పూర్ సింగ్, కార్ధర్ సింగ్ సత్నం సింగ్, హుజూర్ సింగ్, సొరన్ సింగ్, జగ్జీత్ సింగ్ , కిషన్ సింగ్, మాటు సింగ్, గోవింద సింగ్, నానక్ సింగ్, సోనా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పీజీ విద్యార్థులకు నిరాశే

**-మూడో రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల బంద్**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్ బుధవారానికి మూడు రోజులకు చేరుకున్నది . ఈ సందర్భంగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల బంద్ ప్రారంభమై బుధవారం రోజుకు మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదు. బకాయి ఉన్న 2021-22, 2022-23 మరియు 2023-24 సంవత్సరాల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను నూరు శాతం విడుదల చేసి కళాశాలలను ఆదుకోవాలని లేదంటే అప్పటివరకు కళాశాలల బంద్ ఇలాగే కొనసాగుతుందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్, వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, స్టాండ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్, కళాశాలల ద్వారాలకు తాళం వేసి వారి యొక్క నిరసన తెలియజేసారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా క్లాక్ టవర్ నందు జరిగిన సమావేశంలో యాజమాన్యాలు అందరూ హాజరయ్యారు.

## తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ లో సింగరేణి, పుష్పుల్ మధ్యాహ్నం డౌన్ ప్యాసింజర్ ను ఆపాలి

**-తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ తాళ్లపూసపల్లి గ్రామ కమిటీ**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
బుధవారం కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్లు పలు రకాల ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో తాళ్లపూస పెల్లి స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కరోనా సమయంలో రైలను నిలుపుదల చేసి తాళ్ల పూస పెల్లి రైల్వేస్టేషన్లో ప్యాసింజర్ నిలుపుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ కు 20 ప్రాంతాల నుంచి ప్రయాణికులు వరంగల్లో మహబూబాబాద్ ఖమ్మం హైదరాబాదు విజయవాడకు కు రోజువారీగా ప్రయాణిస్తారని తెలిపినారు. తక్షణమే గతంలో హాల్టింగు ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరినారు.ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులైన ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ప్రత్యేక దృష్టి పెట్టి ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని కోరినారు. లేనియెడలా అన్ని ప్రాంతాల రైతాంగం తోటి చట్ట పరిధిలో రైల్ రోకో చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాద శ్రీనివాస్ గౌడ్, తులసి మొగ్గ రాజశేఖర్ మండల బిక్షపతి,పొన్నాల ఉపేందర్, తులసి,మొగ్గ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ చేశాకే ఎన్నికలకు వెళ్లాలి

**-ఐద్వా మహాసభలో ప్రభావతి**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మహిళా రిజర్వేషన్ చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ, మండల కమిటీ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు జరపాలని కోరారు.మహిళా భరోసా 2500 రూపాయలు అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని, డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ తరహా రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను తెలంగాణలో కూడా రేషన్ షాపుల ద్వారా అందించాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల పట్ల కేంద్రం ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం మిర్యాలగూడ పట్టణ వన్ టౌన్ అధ్యక్షురాలుగా కొంపెల్లి కౌసల్య కార్యదర్శిగా మనుల అరుణ. టూ టౌన్ అధ్యక్షురాలుగా కంచర్ల ఊర్మిల కార్యదర్శిగా పాదూరు గోవర్ధన, మండల అధ్యక్షురాలుగా ధరావత్ మంగ కార్యదర్శిగా చెన్నగొని సైదమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు గాదె పద్మ, మాధవి, పద్మ, అరుణ నాగమణి. పూలమ్మ నాగమణి కలమ్మ. మనమ్మ. మున్ని చాందిని లక్ష్మి నిర్మల లక్ష్మీ దేవమ్మ. పల్లవి హుస్సేనా జానమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# స.హ.రక్షణ చట్టం సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి బిట్స్ అటానమస్ యూనివర్సిటీ ప్రాంగణంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు విజేందర్ అధ్యక్షతన సమాచార హక్కు రక్షణ చట్టం -2005 సొసైటీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యూత్ కన్వీనర్ ప్రణీత్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయకపోవడం తమకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతాట అమల్లోకి వచ్చిందని,ప్రభుత్వ పనుల పైన సమాచారాన్ని పొందవచ్చునని సహా చట్టాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు.సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ చేసిన కార్యక్రమాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు రొట్ట సురేష్,అడ్డా సతీష్ బిట్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది

**-మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**





**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
మత్స్యకార కుటుంబాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట నియోజ కవర్గం చెన్నారావుపేట మండలం కోపాకుల చెరువులో 100శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి 100 శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తుందని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి ముదిరాజ్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు, మత్స్యశాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కోమటిపల్లి ఉన్నత పాఠశాల అతిథి భోజనం కార్యక్రమం





**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్ర:**
ఇనుగుర్తి మండలం కేంద్రంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఆ పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు రుద్రపాటి రాజయ్య, కుమారుడు కెన్నీ( ప్రణయ్ రాజ్) పుట్టిన రోజు సంధర్భంగా విద్యార్థులందరికీ మిఠాయిలు, అరటిపండ్లు ,బిస్కెట్లు, చాక్లెట్లు,పెన్నులు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించారు.ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్, మాట్లాడుతూ మన పక్క గ్రామం కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి, తద్వారా మంచి ప్రతిభతో బాసర ఐఐఐటి లో సీటు పొంది అందులో విద్యాభ్యాసం చేయడం ద్వారా క్యాంపస్ ప్రాంగణం నియామకంలో ఉద్యోగం సాధించిన ప్రణయ్ రాజ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మంచిగా చదివాలని విద్యార్థులకు సూచిస్తూ ప్రణయ్ రాజును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు రంగయ్య,మాధవ్,బలరాం, మధుకర్, పుట్టినరోజు సంధర్భంగా ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమం చేసినట్టి ఉపాధ్యాయులు రాజయ్య సార్ ను అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

**-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి**

**-గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి**

**-ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**-ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం**

**-జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :**
మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.కూసుమంచి ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా,మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తయిందని, నాలుగు, ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షల పైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని,అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు.ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి.బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పల్లెగూడెం నుండి ఎం.వి.పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని,వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, నాయకులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ప్రాజెక్టు పోటీలకు పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఎంపిక

**-ప్రాజెక్టు ప్రతిపాదన సమన్వయకర్త పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ వి.గురునాథరావు, ఎంపిక**

**తరంగాలు /ప్రతినిధి,కే సముద్రం:**
జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్ .సి .ఇ ఆర్ .టి ) న్యూ ఢిల్లీ - విద్యా బోధనలో వినూత్న ఆవిష్కరణ జాతీయ స్థాయి ప్రాజెక్టు పోటీలకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ ప్రాజెక్టు ఎంపిక.జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్ .సి .ఇ ఆర్ .టి ) న్యూ ఢిల్లీ,విద్యా బోధనలో వినూత్న ఆవిష్కరణలు ప్రయోగాలు అనే అంశం పై నిర్వహించే జాతీయ స్థాయి పోటీలు -2025 కి, పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ వి.గురునాధరావు ప్రాజెక్ట్ ఎంపిక అయ్యింది అని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె యాదగిరి తెలిపారు.ఈ ప్రాజెక్టు సమన్వయకర్తగా పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ వి.గురునాధరావు వ్యవహరిస్తున్నారని అయన అన్నారు.పాఠశాల విద్యలో,విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు అవలంభించే వినూత్న పద్ధతులు ప్రయోగాలను ప్రోత్సహించడం కోసం జాతీయ విద్య పరిశోధన శిక్షణా మండలి (ఎన్ సి ఈ అర్ టి)న్యూ ఢిల్లీ వారు జాతీయ స్థాయి ప్రాజెక్టు పోటీలను నిర్వహిస్తారు.ఈ పోటీలకు,"హ్యాండ్స్-ఆన్ ఫిజిక్స్: ప్రయోగాత్మక స్టెమ్ విద్య ద్వారా విద్యార్థుల అభ్యసనాన్ని శక్తివంతం చేయడం"ప్రాజెక్ట్ ప్రతిపాదన ఎంపిక అయ్యింది అని ప్రాజెక్టు సమన్వయకర్త , పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ వి.గురునాధరావు తెలిపారు.జాతీయస్థాయిలో రెండు దశల మూల్యాంకనంలో నెగ్గి జాతీయ స్థాయి ఎంపిక అయింది. మొదటి దశ లో రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైసూర్ ,రెండవ దశలో జాతీయ విద్యా పరిశోధన,శిక్షణ మండలి న్యూఢిల్లీ వారు మూల్యాంకనం నిర్వహించి ప్రాజెక్ట్ని ఆమోదించారన్నారు.ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేసి,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ వచ్చే మార్చి నెలలో, ఎన్.సి.ఈ.ఆర్.టి - న్యూ ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి సదస్సులో ప్రదర్శించాల్సి ఉంటుంది అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా,జిల్లా విద్యాధికారి ఓ.రాజేశ్వర్, కేసముద్రం మండల విద్యాధికారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ ప్రధాన ఉపాధ్యాయులు కె. యాదగిరి లుఎంపికకు కృషి చేసిన ప్రాజెక్ట్ సమన్వయకర్త వి.గురునాధరావునీ ఆయనకిసహకరిస్తున్న,ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పి.అంజయ్య ను, పాఠశాల ఉపాధ్యాయులని అభినందించారు.

# మహిళల హక్కులకై ఉద్యమిద్దాం.

**-అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల.**





**తరంగాలు/ తొర్రూరు..**
దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని... మహిళలను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయల నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అక్టోబర్ 21, 22, 23 వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈ మహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

## వచ్చే సర్పంచి ఎలక్షన్ 'లో గ్రామ ప్రజలు

# అవకాశం ఇస్తే పోటీ చేసి గెలుస్తా....

- ప్రజల కోరిక మేరకు ఈ నిర్ణయం
- సమస్యలపై ఎంతో పోరాటం చేశా
- స్పష్టమైన అవగాహన మాత్రం ఉంది
- ఏ పార్టీ నుంచనేది త్వరలో చెబుతా ..
- యువజన నాయకుడు తరుణ్ నాయక్



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలో గ్రామం: వచ్చే జనరల్ ఎన్నికల్లో సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ సర్పంచిగా పోటీచేసి గెలుస్తానని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు తరుణ్ నాయక్ ప్రకటించారు. బుధవారం కేసముద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సబ్ స్టేషన్ తండా గ్రామ ప్రజల కోరిక మేరకు ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. సబ్ స్టేషన్ తండా అభివృద్ధి విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించానని గుర్తుచేశారు. ఐదేళ్ళ పాటు గత ప్రభుత్వం లో మంత్రి, ఎంపీ ,ఎమ్మెల్యే , జడ్పీటీసీ దగ్గర నుండి గ్రామంలోని అన్ని వార్డులనూ అభివృద్ధి పథంలో నిలిపానని స్పష్టం చేశారు. అనేక ప్రజాసమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని, గతంలో టిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా , గ్రామ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా, తర్వాత మండల స్థాయి లో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకొని సమర్ధవంతమైన పాత్ర పోషించినట్టు చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని, ఏ పార్టీ నుండి స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాననే విషయాన్ని త్వరలోనే చెబుతానని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ లో పదవులను చేపట్టానని, స్థానిక రాజకీయాలతోనే సంతృప్తి చెందానని తెలిపారు. సబ్ స్టేషన్ తండా గ్రామ పంచాయతీ విషయంలో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రజలకు తెలియజేస్తానన్నారు. సర్పంచ్ కు పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్టు వివరించారు. సబ్ స్టేషన్ తండా ప్రజలకు ప్రతిరోజూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీ పరిధిలోని తాగునీరు, డ్రైనేజ్, ఇతర వ్యవస్థలపై పూర్తి అవగాహన ఉందని, సర్పంచ్ కు ఎన్నికై ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

## భాజాపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడుపట్నం కపిల్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండలశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం వలిగొండ పట్టణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ హాజరు కావడం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, దయ్యాల వెంకటేశం, ఎదురుగట్ల వెంకటేశం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగూరి అమర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, మండల యువమోర్చా అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకటేశం,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అమనగంటి శివ,రేగు శ్రీధర్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన 18 జీ.వో జారీ: మహాత్మ

# జ్యోతిబాపూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు

**-బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల అభినందనలు**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న పూలే అంబేద్కర్ స్టడీ సెంటర్ లో సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మ జ్యోతిబాపూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పిస్తూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు ఒక ముఖ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, కులగణన విధానాన్ని 18 జీ.వో రూపంలో జారీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాజుల లింగం గౌడ్ తన ప్రసంగంలో కులగణన వల్ల బీసీలకు, ఎస్సీ ఎస్టీలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, కులగణన ద్వారా ప్రతీ వర్గానికి చెందిన ప్రజల సంఖ్యను, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా అర్థం చేసుకోవచ్చు. ఈ గణనతో ప్రభుత్వానికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు తమకు కేటాయించిన హక్కులను, లభిస్తున్న నిధులను సమీక్షించుకోవడానికి వీలవుతుంది" అని అన్నారు.ఈ కులగణన ద్వారా ప్రతీ వర్గానికి చెందిన ప్రజలకు అవకాశాలు మెరుగవుతాయని, వారి వాస్తవ స్థితిగతులను వెల్లడించడానికి ఇదే సరైన సమయంలో తీసుకున్న చర్య అని జాజుల లింగం గౌడ్ అభిప్రాయపడ్డారు. కుల గణనను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ సంఘాలు కూడా తమ సహకారాన్ని అందించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని సామాజిక నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు.

## మంత్రి ఉత్తమ్ కృషి తో గ్రామీణ రోడ్లకు మహర్ధశ



**తరంగాలు సూర్యాపేట జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని గ్రామీణ రోడ్లకు మహర్ధశ కలిగింది.కామాంచికుంట తండా నుండి చెన్నాయి పాలెం వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల ఇరవై లక్షలు,బక్కమంతులగూడెం నుండి అల్లిపురం వరకు మూడు కోట్ల పది లక్షలు,చౌటపల్లి నుండి అల్లిపురం వరకు నాలుగుకోట్ల ఇరవై లక్షలు నిధులు విడుదల చేయడం జరిగింది.నిధులు విడుదల పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజి నాయక్, ఆధురి కిషోర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సింగారపు అరుణ సైదులు,బచ్చల కూరి బాబు,సక్రునాయక్, చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, బోగాల పిచ్చిరెడ్డి దేవపంగు ప్రసాదు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కేసముద్రం శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో అయ్యప్ప స్వాముల మాలలు మండల దీక్ష ప్రారంభం...



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో బుధవారం రోజున పర్వతగిరి మండలం బూరుగు మల్ల గ్రామం రాంజీ తండా నుండి నేతావత్ వెంకన్న, బానోతు ధర్మా,బానోతు నవీన్, ప్రవీణ్, గురుస్వాముల ఆధ్వర్యంలో బానోతు రాజు,భూక్య వీరన్న, ధరావతూసురేందర్, గూగులోతు రాజు,ధారావతూ వీరన్న,జాటోత్ గోపి, జాటోతూ శీను, దామరవంచ నుండి భూక్య వీరన్న, ఆలయ ప్రధాన తాంత్రి వర్యులు విష్ణు నారాయణ్ పొట్టి, చేతుల మీదుగా మాలాధారణ చేసుకున్నారు.

## అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం

**-డప్పు కళాకారుడు అమరవరపు సతీష్**



**తరంగాలు సూర్యాపేట జిల్లా ప్రతినిధి**
గరిడేపల్లి నేరేడుచర్ల మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రాలలో విడుదల చేయడం జరిగింది.అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నది ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా, పిట్ట శ్రీను, ముస్తపా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ పేరును.ప్రపంచ వ్యాప్తంగా.తెలుసుకునేలా చేసుకున్నారు

**-ఒకరు.(క్రీడలు) దేశ వ్యాప్తంగా గొప్ప గొప్ప అవార్డ్ లు అందుకున్నారు**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
వారు ఒకరు (వాస్తు. జ్యోతిషం) మొదలగు వాటి లో.వాలీబాల్ ఇండియా టీం.. కెప్టెన్. గా (వికలాంగుల) ఎన్నో బహుమతులు. అందుకున్న వారు ఇంకొకరు. నెక్కొండ మరియు చుట్టు ప్రక్క ల మండలాల.. ప్రజలకు ప్రయాణసౌకర్యం. .కొరకు.. రైల్వే ఫోరం తరుపున ప్రచారం చేసి పలు ట్రైన్ లు శాశ్వతంగా మా నెక్కొండ లో ఆగాలని ప్రయాణికులకు అవగాహన కలిగిస్తున్న వారు(ఇద్దరికీ) ప్రయాణికులు వారు వారి గమ్యస్థానం చేరుకునేలా కృషి చేశారు ఎక్కువగా వీల్ల అందరికిఒకే వేదికపై సన్మానం చేయాలని మన నెక్కొండప్రజలతో కలిసి ప్రయత్నం చేస్తూ ఈరోజు కలక్టర్ మదన్ గారిని కలిసి పై విషయం తెలిపి వారి సమయం అడగడం. జరిగినది...కావున. నెక్కొండ. ప్రజలు.నాయకులు మాకు సహకారం అందించి ఈ య్నెక్క కార్యక్రమం విజయవంతం చేయాలని.. మీ యొక్క ఆశీర్వాదం తో.మేము మును ముందు మరెన్నో కార్యక్రమాలు చేసేలా మాకు తోడ్పాటును అందిస్తారని ఆశిస్తూ...మీ తమ్ముళ్
వనం అన్వేష్ (ప్రభాకర్ రాజ్).
ఈదునూరి రమేష్.... మొదలగు వారు..

## విద్యార్థికి సహాయం చేసిన బిఎల్ఆర్ బ్రదర్స్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని గీతామందిర్ కాలనీకి చెందిన ముచ్చర్ల మనీష్ కుమార్, హైదరాబాద్లో ఇంజనీరింగ్ (బీటెక్) నాలుగవ సంవత్సరం చదువుతున్నారు. ఉన్నత విద్య కోసం లాప్ టాప్ అవసరం ఉన్నప్పటికీ, ఆర్థిక సమస్యల కారణంగా లాప్ టాప్ కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంలో, ఆయన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి, బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ మరియు బత్తుల ఈశ్వర గణేష్ కలిసి, మనీష్కు కొత్త లాప్ టాప్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బల్లూరి శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకై భవిష్యత్ పోరాట కార్యాచరణ అజెండా





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ లో ఎంఆర్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ అమలుకై భవిష్యత్ పోరాట కార్యాచరణ అజెండా పై జరుగుతున్న ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు హాజరైన ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పూర సూరన్న మున్నూరు కాపు,ఉమ్మడి జిల్లా నాయకులు ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతకుల రాజన్న మాదిగ,మేడి శంకర్ మాదిగ తదితరులతో యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, చల్లూరి నాగరాజు మాదిగ, మైలారం బాబు మాదిగ,సుంచు జశ్వంత్ మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ,బొజ్జ దేవయ్య మాదిగ, మాసారపు వెంకన్న మాదిగ, ముల్కలపల్లి రవి మాదిగ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు.

**-నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.**





**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** నర్సంపేట నియోజకవర్గ పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్కొండ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర రెడ్డి. జన్మదినన్ని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. నర్సంపేట కోర్టు ఏజీబీ బండి శివకుమార్ .ఓ బి సి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసకొండ రఘు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి. కుసుమ చెన్నకేశవులు. ఈదునూరి సాయి కృష్ణ. కొల్లి వెంకటసుబ్బారెడ్డి. షేక్ షబ్బీర్.మీరుగు విజయ్. సోషల్ మీడియా ఇన్చార్జిరావుల మైపాల్ రెడ్డి.సింగం ప్రశాంత్.రామారపు రాము.భక్తుల సుబ్బారెడ్డి. దొడ్డ నరసింహస్వామి. మెట్టు నరసింహారెడ్డి. బెజ్జంకి వెంకటేశ్వర్లు. పెరాల ఉపేందర్. దొడ్డిమెట్ల కొమురయ్య. రావుల రాజు. చిన్నారి కార్తీక్.దొడ్డ విజయ్. నైజాం. ఆంజనేయ స్వామి గుడి కమిటీ అధ్యక్షులు వెంకన్న. వనం యాకాంబరం. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలో ముస్లింలకు అవకాశం కల్పించాలి

**-వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీముద్దీన్**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ఇందిరమ్మ కమిటీలో ముస్లింలకు అవకాశం కల్పించాలని వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీముద్దీన్ అన్నారు. బుధవారం వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్యలను వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీముద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలో ముస్లింలకు అవకాశం కనిపించకపోవడం బాధాకరమన్నారు.ముస్లింల ఓటుతో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఇందిరమ్మ కమిటీలలో ముస్లింలకు అవకాశం ఇవ్వకపోవడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఒక క్యాబినెట్ మినిస్టర్స్ కూడా ఇవ్వకపోవడం ముస్లింల దురదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలో ముస్లింలను చేర్చాలని కోరారు.

# ప్రమాదపుటంచుల్లో విద్యా వ్యవస్థ



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మించబడుతుందని పెద్దలన్నారు బిజెపి కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన జాతీయ విద్యా విధానం( NEP ) - 2020 ద్వారా శాస్త్రీయమైన భావజాలం కాకుండా అశాస్త్రయమైన భావజాలన్నీ తీసుకొస్తున్నారు కేంద్ర ప్రభుత్వం విద్యను ఒక పరిశ్రమలాగా, వ్యాపారంగా మారుస్తూ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటికరిస్తూ విద్యార్థుల మీద భారాలను మోపుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యక్తుల చేతిలో గులాంగిరి చేస్తూ యూనివర్సిటీలను అన్నింటికీ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది ప్రైవేటు యూనివర్సిటీలు ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో స్కిల్ యూనివర్సిటీ పేరుతో విద్యార్థులను ఇబ్బందులను గురి చేస్తూ విద్యార్థులకు విద్యను అందరిని ద్రాక్ష లాగా చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో రకాలుగా హామీలు ఇచ్చారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలను కాపాడే విధంగా అన్నింటిని తెరిపిస్తాము అదేవిధంగా మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటికీ తొమ్మిది నెలలవుతున్నప్పటికీ వాటి ఊసే లేకుండా పోయింది. ఓడ దాటాక ఓడ మల్లయ్య ఓడ దాటినక బోడి మల్లయ్య అన్న చందంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైంది రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా నూతన జాతీయ విద్యా విధానం - 2020ని మోడీ ప్రభుత్వం రూపొందించింది ఇందులో మేధావుల సలహాలు తీసుకోకుండా ఉపాధ్యాయులతో ఎవరితో సంబంధం లేకుండా రంగనాథ్ కమిటీ ద్వారా నూతన జాతీయ విద్యా విధానమును అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం దేశంలో 10 ం 2 ం 3 విద్యా విధానం అమలులో ఉంది కానీ నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠ్యప్రణాళికలో బోధన నిర్మాణాన్ని 5ం3ం3ం4గా మార్చాలని ప్రతిపాదించింది దానివల్ల విద్య గందరగోళానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.దానివల్ల పాఠశాల విద్యారంగం ధ్వంసమవుతుంది దీని వల్ల నిరుపేద విద్యార్థులకు విద్య దూరం అయ్యే ప్రమాదం ఉన్నది నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యకు ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ, కేంద్రీకరణ పెరిగేలా చూస్తున్నారన్నారు.అందువలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకే ప్రోత్సాహం ఉంటుంది ఎన్సీఈఆర్టీ ప్రకారం నూతన జాతీయ విద్యా విదానంలో భగత్ సింగ్, మహాత్మా గాంధీ,అంబేద్కర్ లాంటి స్వాతంత్ర సమరయోధుల చరిత్రలను పాఠ్యాంశాల నుంచి తొలగించి భగవద్గీతను చదువుకోమ్మని ఆర్ఎస్ఎస్ నాయకులు హెడ్గేవార్,వీడి సావర్కర్ వంటి వాళ్ల చరిత్రను చేరుస్తూ చరిత్రను వక్రీకరిస్తూ విద్యార్థులకు నేర్పిస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కనుసైగల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పైన బుల్డోజర్ ను ఉపయోగిస్తున్నాయి ఇది పేద విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి చరిత్రను వక్రీకరిస్తూ మార్చే దిశగా పావులు కదుపుతూ పాఠ్యపుస్తకాలలో, కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో సిలబస్ లో మార్పులను తెస్తూ మనువాద భావజాలాన్ని విద్యారంగంలో జొప్పిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తగ్గుతున్న ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో విద్యార్థులు లేరని నిపుణులతో ఎనిమిది వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలను తెరిపించి అందులో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు న్యాయమైన విద్యను అందిస్తామని గొప్పలు చెప్పారు కానీ ఈనాటికి ఆ ఊసే లేదు ఈనెల అక్టోబర్ 11 శుక్రవారం రోజున 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు శంకుస్థాపనలు చేశారు రంగారెడ్డి జిల్లాలో కొందుర్గు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన తర్వాత విద్యార్థులతో మాట్లాడుతూ కుల మతాల వైశాల్యాలు లేకుండా తొలగిపోవాలని సమాజంలో మార్పు రావాలన్న ఉద్దేశంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటుకు ప్రారంభించామని రాష్ట్రంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు నిజానికి ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధంగా అడుగులు వేస్తుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకంటే కోట్ల రూపాయలు పెట్టి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించడం కంటే అదే డబ్బుతో ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసి ఆ ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తే బాగుండేది అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక రాష్ట్రంలో 70% పైగా అద్దె భవనాల్లో నడుస్తున్నాయి అదేవిధంగా ఆగస్టు నెలలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ 30 నియోజకవర్గాల్లో 120 గురుకులాలు నిర్మిస్తామని మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు 70% గురుకులాల్లో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.ఈ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించడం కంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించి ప్రస్తుతం అద్దె భవనాల్లో ఉన్నటువంటి బిల్డింగ్ యాజమాన్లకు సుమారు 12 నెలల నుండి అద్దె చెల్లించకపోవడంతో వరంగల్,మహబూబాబాద్, నల్గొండ,ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో బిల్డింగ్ యాజమానులు దసరా సెలవులకు పోయిన విద్యార్థులు వచ్చేసరికి గురుకులాలకు తాళాలు వేసి యాజమాన్యాలు విద్యార్థులను లోపలికి రానివ్వకుండా ఉండటంతో విద్యార్థులు పాఠశాలల బయట ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది అందుకే రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించడం కాదు ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మిస్తూ అందులో మౌలిక సదుపాయం కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వల భవిష్యత్తుగా తీర్చిదిద్దుతూ ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.

## ఎరువులు పురుగుల మందుల దుకాణంలో ఆగ్రో రైతు సేవ కేంద్రాలను

**-చేసిన డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు అధికారి శ్రీ అజ్మీరా శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి వెంకన్న**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** బుధవారం రోజున మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు, శ్రీ అజ్మీరా శ్రీనివాసరావు , మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి కేసముద్రం మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రాలను,తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ,ప్రతి డీలరు, ఎరువులు మరియు పురుగుమందులు,విత్తనాలకు సంబంధించినటువంటి ఓ ఫామ్ మరియు కంపెనీ పీసీలను వారికి సంబంధించినటువంటి లైసెన్స్ లలో, పొందుపరచుకోవాలని, అదేవిధంగా, స్టాక్ నిలువలు, స్టాక్ రిజిస్టర్ లో పొందుపరచుకోవాలని, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ మరియు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు, గోడౌన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని వారు కోరారు, ఎవరైనా డీలరు నియమ నిబంధనను పాటించని యెడల డిపార్ట్మెంట్ పరమైన, చర్యలు తీసుకుంటామని వారు కోరారు. అనంతరం రైతు వేదిక కేసముద్రం యందు, వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో, వ్యవసాయ శాఖ కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించండి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నర్సంపేట నియోజకవర్గం చేన్నరావుపేట మండలంలోని ఇటీవల బదిలీలపై అమీనాబాద్ మోడల్ స్కూల్ కు వచ్చిన ఉపాధ్యాయులని పిఆర్టియు టి ఎస్ చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. అనంతరం వరంగల్,నల్లగొండ,ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం నిరంతరం శ్రమిస్తున్న పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి కోరారు.అనంతరం ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల శాఖ అధ్యక్షుడు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి భానోత్ వెంకన్న, నల్లవెల్లి మండల శాఖ అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ రెడ్డి, బానోత్ కృష్ణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి చిట్టే జ్యోతి, ఉపాధ్యాయులు గుంటి సురేష్ ,సుధాకర్ రెడ్డి, రాజు, పిట్టల అర్జున్ కుమార్ ,రవి కుమార్, రవి ప్రసాద్, రవి, మహేందర్ ,పులి రాము, షరీఫ్, మీనా కుమారి ,రాజేంద్రప్రసాద్, యాకయ్య ,సాయిబాబా , మౌలాల్, మంజుల, యాకూబ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో మహిళపై జరిగిన అత్యాచారం దుర్మార్గపు చర్య

-సఖీజాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్త నిరసనలు

-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఒక మహిళ ఉద్యోగం చేసి అర్ధరాత్రి బయటకు వచ్చి ఇంటికి వెళ్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఎక్కించుకొని అత్యాచారం చేశారు.ఆటో నెంబర్ ప్లేట్ లేని కారణంగా వారి ఆచూకీ దొరకలేదు.వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ ప్రశ్నించారు. మహిళలకు రక్షణ లేదని మరొకసారి రుజువైనదని ఈ సంఘటన తేట తెల్లం చేస్తుంది. భారతదేశంలో కఠినమైన చట్టాలు లేకపోవడం వల్ల అమాయకులైన ఎందరో మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వారిని కఠినంగా శిక్షించాలని, లేదా తక్షణమే ఉరికం ఎక్కించాలని, నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఎన్నో కొత్త ఆశలతో ఉన్నత చదువులు చదువుకొని,ఉన్నత ఉద్యోగాలు చేస్తూ రాత్రిపూట రక్షణ కరువై మహిళలు ఎన్నో అవస్థలు పడుతున్నారని,కొంతమంది మహిళలను మానసికంగా హింసించి, వారి మానప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ముక్కలుగా చేసి మూటగట్టిన సంఘటనలు చూస్తున్నప్పుడు వారిని ఉరితీయాలని అనిపిస్తుందని,అటువంటి చట్టాలు లేకపోవడం మన భారతదేశ దౌర్భాగ్యం అని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.నేడు సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడతామని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈకార్యక్రమంలో సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు కొమరం సత్యవతి,సోడేరత్తమ్మ, రమణ, చిన్నక్క, రమాదేవి, పద్మావతి, కళావతి,దేవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామ కృష్ణ విద్యాలయం చైర్మన్ బండిరాజుల శంకర్ మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డుకు ఎంపిక



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహర్త మరియు ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్ ను "మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024" కు ఎంపిక చేసినట్లు 'తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్" అధ్యక్షులు డా. ఎం. రాజ్ నారాయణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందిస్తున్న బండిరాజుల శంకర్ ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. 22.10.2024, మంగళవారం రోజున హైదరాబాద్ సారస్వత పరిషత్తులో జరుగనున్న మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ప్రముఖు చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం జరుగుతుందని డా. రాజ్ నారాయణ్ చెప్పారు.

## ఆత్మకూరు(ఎం)ఎస్హెచ్ఓ సిఐ సోలోమన్ రాజుని సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ సోలోమన్ రాజునీ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పాత్రికేయ మిత్రులు సహకరించాలని కోరారు . ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన జర్నలిస్టులు వారధిగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ కృష్ణయ్య, ఏఎస్సై పి సైదులు, పోలీస్ సిబ్బంది,ఆత్మకూరు(ఎం) మండల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షుడు షేక్ అజీజ్ ,గౌరవాధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, కార్యదర్శి పొనగాని సతీష్, మహిళా కన్వీనర్ దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరుటకు ఉత్తర్వులు అందచేసిన ఎంఇఓ మహాదేవ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు విధులలో చేరుటకు ఉత్తర్వులు అంద జేసిన మండల విద్యాధికారి కొత్త మహాదేవరెడ్డి.డిఎస్సీ2024 ద్వారా నియమకమైన 21 మంది ఉపాధ్యాయులులో లాంగ్వేజ్ పండితుడు పోస్ట్ 01,స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్ట్ 01 ,స్కూల్ అసిస్టెంట్లు తెలుగు పోస్ట్ 01 ,బయాలాజికల్ సైన్స్ 01,సోషల్ 03 ,ఇంగ్లీషు 01, ఎస్జీటి పోస్టులు 13 మొత్తం మండలానికి 21 విధుల్లో చేరటం జరిగిందని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## సీపీఎం ఆత్మకూరు(ఎం) మండల 8వ మహాసభలు జయప్రదం చేయండి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల 8వ మహాసభ ఈ నెల 19/10/2024 శనివారం రోజున ఎంఎస్ఆర్ గాడెన్స్ లో నిర్వహిస్తున్నాం అని అన్నారు. మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహా సభ నుండి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మకూరు(ఎం)మండలంలో అపష్కృతంగా ఉన్న అనేక సమస్యలు పరిష్కారం కోసం సీపీఎం అనేక క్రియాశీల పోరాటాలు నిర్వహించింది. ప్రజా సమస్యలు తెలుసుకొవడం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి ఇంటింటి సర్వేలు నిర్వహించి ప్రజల వ్యక్తిగత సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అనేకసార్లు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించింది సీపీఎం పార్టీ.ఈ ప్రాంతంలో త్రాగు నీరు, సాగు నీరు అవసరాలు తీరే పరిస్థితి లేదు. అందువల్ల బస్వాపురం రిజర్వాయర్ నుంచి బునాదిగాని కలువ పూర్తి చేసి గోదావరి నీళ్ళు అందించలనీ అదే విధంగా బిమలింగం కాల్వ మూసీ నీళ్ళ బదులు గోదావరి నీళ్ళు అందించాలి. ఈ ప్రాంత యువతకు ఉపాధి కొరకు పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ మహాసభ సందర్భంగా సీపీఎం డిమాండ్ చేస్తుంది.ఈ మహాసభకు ముఖ్య అతిథిలు సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండీ జహంగీర్, సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి మల్లేశం హదరవుతున్నరు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్దన్,టౌన్ కార్యదర్శి రాచమల్లు సత్తయ్య,తిమ్మాపురం గ్రామశాఖ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** బోనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ.20 వేల రూపాయలు బుధవారం ఉదయం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు.భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ,భాగం నాగేశ్వరరావు,చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్,తాళ్లూరి రత్నం,తాళ్లూరి ఏసు,తుడుం ప్రసాద్,తాళ్లూరి సామియేలు,కాంపాటి జాన్,తాళ్లూరి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుల ఆవేదన



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోసిన వారు కాకుండా కొత్తగా పార్టీలో వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు జఫర్గడ్ మండల కేంద్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో పాత వారికి కాకుండా పార్టీ మారి వచ్చిన కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. గ్రామాలలో కాంగ్రెస్ జెండాలను భుజాలపై వేసుకొని కేసులకు పాలై చివరికి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన కాంగ్రెస్ నాయకులను అవమానిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కాంగ్రెస్ అధిష్టాన నాయకులు పార్టీలో కొత్తగా వచ్చిన వారికి కాకుండా గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ జెండాను నమ్ముకున్నా కార్యకర్తలను ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు , ఈ విషయం అధిష్టానం కి తేలుపుతాం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకపోతామన్నారు..ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతున్న మాజీ జడ్పీటిసి పట్టపూరి సదయ్య గౌడ్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ రడపాక రాజ్ కుమార్, నియోజకవర్గ యువజన నాయకులు తాటికాయల రాజేందర్ మండల అధికార ప్రతినిధి యండి ముఖ్తార్ ఆలీ మండల నాయకులు ఉల్లి శివరాజ్ , మాజీ ఉపసర్పంచ్ నంచర్ల లత యాదగిరి, మర్రి రమేష్,బానోతు లచ్చిరాం నాయక్ , మండలం లోని వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు బిక్షపతి, నీలం రాజయ్య,సముద్రాల సత్యనారాయణ సీనియర్ నాయకులు నీలం రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు రడపాక దానియేలు, నీలం శేఖర్,కందిక అఖిల్,ఇల్లెందులో అశోక్,దాట్ల కార్తీక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెర్లలో ఉచిత చేప పిల్లల పంపిణీ

-పాల్గొన్న జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం రాజారాం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో గల పెద్ద చెరువు చెన్నారాయి చెరువులో 95వేల చేప పిల్లలను వదిలారు. దీనిలో భాగంగా జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి ఇంజ నరేష్, ఏఈఓ సరిత, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సుంకరి శ్రీనివాస్,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఏగు మల్లేష్, కారోబార్ నోముల స్వామి, పీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, మత్స్యశాఖ అధికారులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్ మరియు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మెరుగు కృష్ణ (కావలి కృష్ణ) యొక్క చిన్న కుమారుడు మెరుగు నరేష్ (19) అనే యువకుడు ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి





తరంగాలు/ నల్లబెల్లి

నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ మానస గణేష్ దంపతుల కూతుర్లు చి.పవిత్ర,సుష్మిత ల కర్ణ వేధన మహోత్సవం తో పాటు కుమారుడు జస్వంత్ నాయక్ కు దోతి కట్టించుట నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంది కొండ రాములు , మాజీ సర్పంచ్ నాగుల సలేంద్ర నాగేశ్వర్ రావు ,మండల పార్టీ ప్రచార కార్య దర్శి గండు శ్రీధర్ ,భూక్య సీతారాం నాయక్ గుగులోతు రఘు, కాను గంటి సుమన్,దుడేల రాజేష్,హింగే లింగ మూర్తి , ఈస్లవత్ రమేష్,మూడు రాములు ,కొల్లూరి శంకర్ ,సంఘ రఘు గాజులపాటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ బస్సుల పేరుతో ఆర్టీసీ నిలువు దోపిడి

- టికెట్ చార్జీలు దాదాపు డబుల్
-కల్వకుర్తి - ఆమనగల్లు ధర 80 రూపాయలు దూరం 21 కిలోమీటర్
-హైదరాబాద్ - ఆమనగల్లు సాధారణ ధర 100 స్పెషల్ బస్సు పేరుతో 160 రూపాయలు .
-దారిదోపిడిని తలపిస్తున్న ఆర్టీసీ చార్జీలు
-స్పెషల్ బస్సుల్లోనే అధిక చార్జీలు అంటున్న ఆర్టీసీ కాదు అన్ని బస్సుల్లోను అదే ధరలు అంటున్న ప్రజలు
-దసరా ముగిసి ఐదు రోజులు అవుతున్నా అదే బాదుడు.
-స్పెషల్ బస్సుల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు బంద్.
-ఆర్టీసీ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సామాన్యులు.




హైదరాబాద్:తరంగాలు

విజయదశమి అంటే తెలంగాణ ప్రజలకు అత్యంత విశిష్టమైన పండగ .వృత్తి,వ్యాపార రీత్యా ,పిల్లల చదువుల దృశ్య ప్రజలు సొంత ఊర్లలో నుండి వెళ్లి ఎక్కడో దూరప్రాంతాల్లో జీవనం సాగిస్తుంటారు .అలాంటిది దసరా పండగ అనగానే ఎక్కడ ఉన్న సొంత ఊర్లో వాలిపోతుంటారు ప్రజలు.అలా ప్రజల సెంటిమెంటును ఇప్పుడు ఆర్టీసీ అడ్డుగా పెట్టుకుని కాసుల పంట పండిస్తుంది సామాన్యుల నడ్డి విరుస్తోంది స్పెషల్ బస్సు అనే పేరుతో సాధారణంగా తిరిగే బస్సుల్లోనే రెట్టింపు ధరలు వసూలు చేస్తూ సామాన్యులను బెంబేలెత్తిస్తున్నారు ఆర్టీసీ అధికారులు. పండగ ముగిసి ఐదు రోజులు గడుస్తున్నా కూడా స్పెషల్ బస్సు అనే పేరుతో అడ్డగోలు ధరలు వసూలు చేస్తున్నారు.బస్సు టికెట్ ధరల్లో అవలంబిస్తున్న తీరు దారిదోపిడిని తలపిస్తుంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు .సాధారణ రోజుల్లో హైదరాబాద్ - ఆమనగల్లు కి చార్జీలు 100 రూపాయలు ఉండేవి. ఇప్పుడు అవ్వే బస్సులు అదే రూటు అన్ని అవే కానీ చార్జీలు మాత్రం 160 రూపాయలు.గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే బస్సులను నిలుపుదల చేసి స్పెషల్ పేరుతో ప్రజల నడ్డి విరిచే పనిలో ఆర్టీసీ ఉంది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .ఉమ్మడి రాష్ట్రంలోనే ఆర్టీసీ పనితీరు చాలా మెరుగ్గా ఉండేది అని ప్రత్యేక రాష్ట్రంలో ఆర్టీసీ పనితీరు చెప్పుకోదగ్గ రీతిలో లేదు అని గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సర్వీసులు లేవు అని ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవు అని ప్రజలు వాపోతున్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన చిలుక మధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, తరంగాలు

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆందోజు నాగభూషణం చారి కి ఘనంగా సన్మానం



నల్లగొండ జిల్లా తరంగాలు

విపంచి ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ప్రముఖ గణిత ఉపాధ్యాయులు మరియు సామాజికవేత్త ఆందోజు నాగభూషణం చారి ఉద్యోగ విరమణ మరియు జన్మదిన మహోత్సవం మంగళవారం చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, చౌటుప్పల్ పురపాలక సంస్థ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నా రోజు కుమారస్వామి చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా నారోజు కుమార స్వామి చారి సరిత దంపతులు అందోజు నాగభూషణం చారి దంపతులకి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో అందోజు శివకుమార్ కుందనం రవికుమార్ బండికట్ల వెంకట్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మరియు అందోజు నాగభూషణం చారి కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

చిన్నచింతకుంట, తరంగాలు

చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చౌరస్తా నుంచి ఎస్సీ హాస్టల్ బ్రిడ్జి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరకద్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ.. పేదల తిరుపతిగా పేరుగాంచిన



కురుమూర్తి స్వామి కొండకు వెళ్లే దారి ఇదే కావున కార్తీక మాసంలో జరిగే కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఆటంకాలు కలగకుండా పనులు పూర్తి అవుతాయని తెలిపారు. అదేవిధంగా పనులు వివరాలను సంబంధిత సూపర్వైజర్లను అడిగి తెలుసుకున్నారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ వెంట ఎస్ శేఖర్, ఎం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను రక్షించండి





వెల్దండ, తరంగాలు

మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి 82 ప్యాకేజ్ నెంబర్ 29 కాల్వ ద్వారా నీళ్లు ఉధృతంగా ప్రవహించి దిగువ ప్రాంతాలకు చేరడం కష్టంగా మారింది. అక్కడక్కడ అడ్డుకట్టలు ఏర్పాటు చేసినా, కే ఎల్ ఐ కాల్వ కట్ట తెగిపోవడంతో నీళ్లు రైతుల పంట పొలాలకు ప్రవేశించాయి.ఈ నేపథ్యంలో, పోతేపల్లి గ్రామస్తులు బుధవారం ఇరిగేషన్ కి వినతి పత్రం అందజేశారు. వారిలో 15 రోజుల కిందట లచ్చపురం వద్ద కాల్వకు గండిపడి నీరంతా పంట పొలాలకు చేరినట్లు గుర్తించారు. మంగళవారం వరద నీరు ఎక్కువగా రావడంతో పంట పొలాలకు నీళ్లతో పాటు ఇసుకమేటలు వచ్చాయని, డి82 కాల్వకు మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తగులో కొండల్ యాదవ్, ఉడత శ్రీశైలం, ఉడత బాలస్వామి, ఉడత శివ, ఉడత మల్లేష్, జబ్బు ఎల్లయ్య, ఉడత వీరయ్య, ఉడత అమృతయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

-పోలమోని రామకృష్ణ యాదవ్



ఇబ్రహీంపట్నం, తరంగాలు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలమోని రామకృష్ణ యాదవ్ అందజేశారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు సహకారంతో నందివనపర్తి గ్రామానికి చెందిన M. శివ ప్రసాద్ అనారోగ్యంతో వైద్యశాల యందు చేరగా మెడికల్ ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 60,000/- చెక్కు అందించారు.ఈ కార్యక్రమంలో నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముచ్చర్ల యాదగిరి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ & పార్టీ యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిక్షణం పరితపిస్తూ ఉంటుందని, పేదవారి ఆరోగ్యం కాపాడడం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, కార్పొరేట్ వైద్య సేవ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ



కర్నూలు, తరంగాలు

సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, గార్గేయపురం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా హాస్టల్ సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, కార్యాలయాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే తక్షణం చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో నూతన మద్యం పాలసీ అమలు

విజయవాడ, తరంగాలు

ఏపీ ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్త మద్యం దుకాణాలను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకు షాపులు కేటాయించడం, కొత్త మార్గదర్శకాలు ఖరారు చేయడంతో కొత్త కిక్కు ఏర్పడింది. బ్రాండెడ్ మద్యం ధరల విషయంలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.నూతన పాలసీలో భాగంగా క్వార్టర్ మందు రూ. 99కే అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించింది. మద్యం దుకాణాలకు సమయాలను ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్ణయించింది.గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మద్యం దుకాణాలు క్లోజ్ కాగా, నూతన పాలసీకి అనుగుణంగా కొత్త దుకాణాలు ప్రారంభం అయ్యాయి. రెండేళ్ల కాలపరిమితితో నిర్వహించిన టెండర్లకు అనుగుణంగా నేటి నుండి కొత్త మద్యం వ్యాపారం ప్రారంభమైంది.కేటాయించిన ప్రాంతాల్లో మద్యం వ్యాపారులు తాత్కాలికంగా తమ షాపులను ప్రారంభించి, త్వరలోనే పూర్తి స్థాయిలో నిర్వహించనున్నారు.

# బిజినెస్

# పండుగ సీజన్‌లో బంపర్ డిస్కౌంట్లు.. వేల రూపాయలు ఆదా

## దేశంలోని 50 కొత్త యాప్‌లలో యూపీఐ చెల్లింపు సర్వీసు..




యూపీఐ చెల్లింపు వ్యవస్థ భారతదేశంలో డిజిటల్ చెల్లింపు అన్ని పారామితులను మార్చింది. అటువంటి పరిస్థితిలో ఈ మారుతున్న చెల్లింపుల ప్రపంచంలో ఎవరూ వెనుకబడకుండా టెక్నాలజీ అభివృద్ధి చెందుతోంది. కంపెనీలకు యూపీఐ మోడల్‌లో ఎలాంటి సంపాదన ఎంపిక లేదు. అయినప్పటికీ దేశంలోని 50 కొత్త చెల్లింపు యాప్‌లలో యూపీఐ సర్వీసును త్వరలో ప్రారంభించవచ్చు.ఎన్‌పీసీఐ పెద్ద ప్రకటన:ఎన్‌పీసీఐ ఎండీ, సీఈవో దిలీప్ అబ్బే, యూపీఐలో ఆదాయ నమూనా లేకపోవడం వల్ల కొత్త కంపెనీలు గత కొన్నేళ్లుగా ఈ విధానాన్ని అవలంబించకుండా ఉండవచ్చని, అయితే గత ఒక సంవత్సరంలో యూపీఐ చెల్లింపును ప్రారంభించేందుకు కొత్త కంపెనీలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. కనీసం 50 కొత్త థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌లు ఇప్పుడు మార్కెట్‌లోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు తెలిపారు. మనీకంట్రోల్‌తో జరిగిన సంభాషణలో ఆయన ఈ విషయం చెప్పారు. ప్రస్తుతం దేశంలో యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితం అన్నారు. ఫిన్‌టెక్ కంపెనీలు మరియు బ్యాంకులు దీని ప్రాసెసింగ్ ఖర్చును భరిస్తాయి.

ఇది భవిష్యత్తులో కూడా ఉచితంగా ఉంటుంది.

### MDR అంటే ఏమిటి?

మర్చంట్ డిస్కౌంట్ రేట్ అనేది వాస్తవానికి చెల్లింపులను స్వీకరించడానికి వారి సేవలను ఉపయోగించే వ్యాపారుల నుండి కంపెనీలు వసూలు చేసే రుసుము. క్రెడిట్ కార్డ్ కంపెనీలకు ఇదే ప్రధాన ఆదాయ వనరు. యూపీఐ చెల్లింపులో ఎండీఆర్ సౌకర్యం లేదు. ఎందుకంటే ఇది పీర్ 2 పీర్ నెట్‌వర్క్‌లో పని చేస్తుంది. అయితే కొన్ని చెల్లింపు కంపెనీలు సౌండ్‌బాక్స్, డిజిటల్ క్యూఆర్ కోడ్, %ఖూూ% సిస్టమ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా యూపీఐ చెల్లింపుల కోసం ఎండీఆర్‌కి ప్రత్యామ్నాయాన్ని కనుగొన్నాయి.

పండుగ సీజన్ ప్రారంభం కావడంతో విజయ్ సేల్స్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తమ ఫెస్టివ్ సెలబ్రేషన్ సేల్‌ను ప్రకటించాయి. ఇందులో ఎలక్ట్రానిక్స్, ఇతర ఉపకరణాలపై 70 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. మీరు ఈ ప్లాట్‌ఫారమ్‌ల నుండి స్మార్ట్‌ఫోన్‌ల నుండి ల్యాప్‌టాప్‌ల వరకు ఏదైనా కొనుగోలు చేయడం ద్వారా వేల రూపాయలను ఆదా చేయవచ్చు. ఇది కాకుండా మీరు ఇక్కడ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు, ఎక్స్ఛేంజ్ డీల్‌ల ప్రయోజనాన్ని పొందుతున్నారు.




**-ఆపిల్ ప్రియులకు కూడా మంచి డీల్:**

ఆపిల్ పరికరాలను కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు విజయ్ సేల్స్‌లో గొప్ప ఒప్పందాలను కూడా పొందవచ్చు. ఇక్కడ మీరు ఎలక్ట్రానిక్ వస్తువులపై 70 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. మీరు iPhone 14, iPhone 15, తాజా iPhone 16 సిరీస్‌లపై తగ్గింపులతో గొప్ప డీల్‌లను పొందవచ్చు. దీని ప్రారంభ ధర రూ. 74,900. మీరు ఆన్‌లైన్ లావాదేవీలపై తక్షణ క్యాష్‌బ్యాక్ కూడా పొందవచ్చు. మీరు ఆపిల్ వాచ్‌ని కొనుగోలు చేయాలనుకుంటే, దాని ప్రారంభ ధర రూ. 22,900. మీరు మాక్‌బుక్‌ను రూ.72,590 ప్రారంభ ధరతో కొనుగోలు చేయవచ్చు. మార్కెట్లో తాజా AirPods 4 ప్రారంభ ధర రూ.11,900. వీటన్నింటిపై మీరు తక్షణ క్యాష్‌బ్యాక్ ప్రయోజనాన్ని పొందుతున్నారు

**అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్**

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ సంవత్సరంలో అతిపెద్ద షాపింగ్ ఈవెంట్‌లలో ఒకటి. ఇది సెప్టెంబర్ 27, 2024 నుండి ప్రారంభమైంది. ఈ సేల్‌లో, మీరు టీవీ, సౌండ్‌బార్, ల్యాప్‌టాప్ వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారీ తగ్గింపులను పొందవచ్చు. కస్టమర్ల సౌలభ్యం కోసం ప్లాట్‌ఫారమ్ నో-కాస్ట్ %జువీ×%, ఎక్స్ఛేంజ్ డీల్, ఎస్‌బీఐ, డెబిట్, క్రెడిట్ కార్డ్‌లపై 10 శాతం తక్షణ తగ్గింపు ఎంపికను కూడా అందిస్తుంది. ఇక్కడ నుండి మీరు తక్కువ ధరలకు ప్రీమియం ఉత్పత్తులను కొనుగోలు చేసే గొప్ప అవకాశాన్ని పొందుతారు.

**ఫ్లిప్‌కార్ట్‌లో కొత్త సేల్:**

మీరు విజయ్ సేల్స్ లేదా అమెజాన్‌కు బదులుగా ఫ్లిప్‌కార్ట్ నుండి షాపింగ్ చేయడానికి ఇష్టపడితే, ప్లాట్‌ఫారమ్‌లో మీకు గొప్ప డీల్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ నుండి మీరు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, సౌండ్‌బార్లు, గృహోపకరణాలపై గొప్ప డీల్‌లను పొందవచ్చు. ఈ డీల్స్‌లో మీరు వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.

## ఐటీ, ఆటో షేర్ల అమ్మకాలు.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లోని ప్రతికూల పవనాలు.. ఐటీ, ఆటో షేర్లలో అమ్మకాల కారణంగా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,646.60 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలయ్యాయి. మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేకపోయాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 81,932.15 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 81,358.26 కనిష్ఠానికి చేరుకున్నది. చివరకు 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 వద్ద ముగిసింది.నిఫ్టీ 86.05 పాయింట్ల నష్టంతో 24,971.30 వద్ద ముగిసింది. 30 షేర్ల సెన్సెక్స్‌లో



మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, టైటాన్ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభపడ్డాయి. సెక్టార్లలో, ఆయిల్, గ్యాస్, రియల్టీ, టెలికాం సూచీలు లాభాల్లో ముగియగా.. ఆటో, ఐటీ, ఫార్మా, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి

# స్పోర్ట్స్

## వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన రోహిత్ శర్మ

సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సన్నద్ధమైంది. న్యూజిలాండ్‌తో బుధవారం(అక్టోబర్) నుంచి ప్రారంభం కానున్న మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. బెంగళూరు వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో ఇంకా మ్యాచ్ ప్రారంభం కాలేదు. మరోవైపు ఈ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవడంతో పాటు సొంతగడ్డపై తమ జైత్రయాత్రను కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. సొంతగడ్డపై భారత్ ఇప్పటి వరకు వరుసగా 17 టెస్ట్ సిరీస్‌లు గెలిచింది. 18వ సిరీస్ విజయంపై కన్నేసింది. ఇక ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ అరుదైన ఘనత ఊరిస్తోంది. ఈ మూడు టెస్ట్‌ల సిరీస్‌లో రోహిత్.. 258 పరుగులు చేస్తే.. డబ్ల్యూటీసీ




2023-25 సైకిల్‌లో 1000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా హిట్ మ్యాన్ నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 742 పరుగులతో ఉన్నాడు. డబ్ల్యూటీసీలో రెండు సార్లు 1000కిపైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకుంటాడు. డబ్ల్యూటీసీ 2019-2021 ఎడిషన్‌లో రోహిత్ శర్మ 1094 పరుగులు చేశాడు. ప్రస్తుతం టెస్ట్‌ల్లో 87 సిక్స్‌లతో కొనసాగుతున్న రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో మరో 13 సిక్స్‌లు బాదితే.. 100 సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా నిలుస్తాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న నాలుగో ప్లేయర్‌గా చరిత్రకెక్కుతాడు. బెన్ స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్, ఆడమ్ గిల్‌క్రిస్ట్ టెస్ట్‌ల్లో 100 ప్లస్ సిక్స్‌లు బాదారు. మరో ఐదు సిక్స్‌లు బాదితే భారత్ తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా నిలుస్తాడు. తద్వారా వీరేంద్ర సెహ్వాగ్ రికార్డ్‌ను బద్దలు కొడుతాడు. సెహ్వాగ్ 91 సిక్స్‌లతో టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా 12 విజయాలు అందించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా డబ్ల్యూటీసీలో 14 విజయాలు అందించాడు. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను టీమిండియా వైట్ వాష్ చేస్తే.. రోహిత్ శర్మ.. కోహ్లీ రికార్డ్‌ను అధిగమిస్తాడు.

## గంభీర్-రోహిత్ బంపరాఫర్ ఇచ్చారు


**- సంజు శాంసన్**

బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా వికెట్ కీపర్ సంజు శాంసన్ సెంచరీ సాధించాడు. యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి ఇవ్వడంతో ఓపెనర్‌గా బరిలోకి దిగిన శాంసన్ అదరగొట్టాడు. అయితే వైట్ బాల్ క్రికెట్ వరకే తాను పరిమితం కానని, టెస్టు క్రికెట్‌లోనూ భారత్ తరఫున సత్తాచాటాలని భావిస్తున్నట్లు సంజు శాంసన్ తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ తనని భారత టెస్టు జట్టులోకి పరిగణిస్తున్నారని శాంసన్ చెప్పాడు.ఈ విషయాన్ని దులీప్ ట్రోఫీకి ముందే తనకి తెలియజేశారని, రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను ఎక్కువగా ఆడమని సూచించారని తెలిపాడు. టీ20 వరల్డ్ కప్‌కు ఎంపికైన సంజు శాంసన్ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు.




అనంతరం జింబాబ్వే సిరీస్ ఆడిన శాంసన్ అర్ధశతకంతో మెరిశాడు. అయితే ఆ తర్వాత శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లో తుదిజట్టులో శాంసన్ అవకాశం దక్కించుకున్నాడు. కానీ రెండు మ్యాచ్‌ల్లోనూ డకౌటయ్యాడు. అనంతరం దులీప్ ట్రోఫీకి ఎంపికైన శాంసన్ సెంచరీతో మెరిశాడు. అదే జోరును బంగ్లాదేశ్ టీ20 సిరీస్‌లోనూ ప్రదర్శించాడు. " నాకు రెడ్ బాల్ క్రికెట్‌లో సత్తాచాటే నైపుణ్యం ఉంది. భారత్ తరఫున టెస్టుల ఆడటం నా కోరిక. టెస్టు క్రికెట్‌కు నన్ను పరిగణిస్తున్నట్లు టీమిండియా మేనేజ్మెంట్ దులీప్ ట్రోఫీకి ముందే తెలియజేసింది. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను సీరియస్‌గా ఆడమని సూచించింది" "ప్రస్తుతం నా సన్నద్ధత బాగుంది. శ్రీలంక సిరీస్ అనంతరం రాజస్థాన్ రాయల్స్ అకాడమీలో రాహుల్ ద్రవిడ్ సర్, జుబిన్ భారుచా సర్‌లతో నా ఆటపై శ్రమించాను. దులీప్ ట్రోఫీలో సాధించిన సెంచరీతో నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది" అని సంజు శాంసన్ పేర్కొన్నాడు. కాగా, 29 ఏళ్ల సంజు శాంసన్ రంజీ ట్రోఫీలో కేరళ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. శుక్రవారం నుంచి కర్ణాటకతో ప్రారంభం కానున్న రెండో మ్యాచ్‌కు శాంసన్ అందుబాటులోకి వచ్చాడు.

## హర్మన్‌ప్రీత్‌పై వేటు.. స్పందించిన బీసీసీఐ వర్గాలు!




మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ పేలవ ప్రదర్శన చేసింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలో రెండు మాత్రమే గెలిచి.. ఇంటిదారి పట్టింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ హాఫ్ సెంచరీ చేసినా.. ఆమె నిదానంగా ఆడటం వల్లే ఓటమి ఎదురైందని సోషల్ మీడియాలో ట్రోల్స్ వచ్చాయి. భారత్ లీగ్ దశ నుంచే నిష్క్రమించడంతో.. ఇప్పుడు ఆమె కెప్టెన్సీకే ప్రమాదం పొంచి ఉందనే వార్తలు వస్తున్నాయి. ఈ రూమర్లపై బీసీసీఐ వర్గాలు స్పందించాయి. 'టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ ప్రదర్శన అస్సలు బాలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీపై మాజీల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త కెప్టెన్‌ను నియమించాలా? లేదా హర్మన్‌ను కొనసాగించాలా? అనేది ఇప్పుడే చెప్పలేం. జట్టుకు కొత్త నాయకత్వం అవసరమైతే.. అందుకు తగ్గట్టు నిర్ణయం తీసుకొనేందుకు బీసీసీఐ వెనకడుగు వేయదు. జట్టుకు కావాల్సింది అందించేందుకు బోర్డు సిద్ధంగా ఉంటుంది. హర్మన్ ఇప్పటికీ జట్టులో కీలక సభ్యురాలు. జట్టులో మార్పులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని బీసీసీఐ భావిస్తోంది. కోచ్, సెలక్షన్ కమిటీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం' అని బీసీసీఐ వర్గాలు ఓ జాతీయ మీడియాకు తెలిపాయి.త్వరలోనే ప్రధాన కోచ్ అమోల్ ముజుందార్, సెలక్షన్ కమిటీతో బీసీసీఐ మేనేజ్‌మెంట్ సమావేశం కానుందట. హర్మన్‌ను సారథిగా కొనసాగించాలా? వద్దా? అనేది అప్పుడే తేలనుంది. ఒకవేళ ఆమెను తప్పిస్తే.. కెప్టెన్సీ రేసులో ఇద్దరు ముందువరుసలో ఉన్నారు. వైస్ కెప్టెన్ స్మృతీ మంధానతో పాటు బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ రేసులో ఉన్నారు. మంధాన కంటే రోడ్రిగ్స్‌కు పగ్గాలు అప్పగించడం మంచిదని మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అంటున్నారు.




# పోస్టర్లు, టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి

మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'సి 202'. గోవా బ్యూటీ షారోన్ రియా ఫెర్నాండెజ్ హీరోయిన్‌గా నటించారు. మైటీ ఒక్ పిక్చర్స్ బ్యానర్‌పై మనోహరి కేఏ ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకుండా.. కేవలం నటీనటుల హావభావాలతోనే అందరినీ ఆకట్టుకున్నారు. సి 202 చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని 'ఎ' సర్టిఫికెట్‌ను పొందింది. ఇటీవలే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తవ్వడంతో చిత్ర యూనిట్ రిలీజ్ డేట్ ప్రకటించారు. అక్టోబర్ 25న విడుదల చేస్తునట్లు ఓ పోస్టర్ వదిలారు. ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకుండా సీన్స్, సౌండ్ ఎఫెక్ట్స్ తోనే భయపెట్టిన ఈ సినిమా.. మరి థియేటర్‌లో ఏ రేంజ్‌లో భయపెడుతుందో చూడాలి. డిఫరెంట్ కాన్సెప్ట్ కథతో వస్తున్న ఈ సినిమాలో తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ, అర్చన ప్రధాన పాత్రల్లో నటించారు.



# ప్రియదర్శితో సమంత మూవీ..


స్టార్ బ్యూటీ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మయోసైటిస్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం మళ్లీ రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం సెలెక్టివ్ గా సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ వెళ్తోంది. తాజాగా ఆమె నటిస్తున్న "సిటాడెల్: హనీ బన్నీ" వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఇదిలా ఉండగా, ఆమె సెలెక్టివ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఆమె చివరి చిత్రం విజయ్ దేవరకొండతో తీసిన ఖుషి సినిమా. ఇది బాక్సాపీసు వద్ద యావరేజ్ గా నిలిచింది. తన సొంత ప్రొడక్షన్ హౌస్ ట్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై తనే లీడ్ క్యారెక్టర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. తాజాగా మరో సినిమాను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా నటించబోతుందట. అయితే, ఈ సినిమాలో ఆమె టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శితో రొమాన్స్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రియదర్శితో సమంత జోడీ కట్టనుందన్న వార్త ప్రస్తుతం అభిమానుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇక సమంత పలు చిన్న సినిమాలను తన సొంత బ్యానర్‌పై నిర్మించేందుకు సిద్ధమవుతోంది. మరి ప్రియదర్శి-సమంత కాంబినేషన్‌లో నిజంగానే సినిమా వస్తుందా లేదా అనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.

# అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు?

## -నయనతార



దక్షిణాది సినీ పరిశ్రమలో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు నయనతార. తెలుగు, తమిళ భాషల్లో బిజీ హీరోయిన్‌గా, అత్యధిక పారితోషికం అందుకున్న హీరోయిన్‌గా ఆమెది ఓ రికార్డు. ఇప్పటికీ తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇటీవల దక్షిణాదిలో హాయ్యెస్ట్ పెయిడ్ కథానాయికగా ఆమె పేరే వినిపించింది. అయితే మొదట్లో తను సినీ రంగంలోకి వస్తానని అనుకోలేదని, అసలు ఈ రోజు ఇంతటి పేరు, ప్రఖ్యాతులకు నేను అర్హురాలిని అవుతానని ఎప్పుడూ ఊహించలేదని చెబుతూ ఇటీవల ఓ సందర్భంలో తన పాత రోజులను, కెరీర్‌లో మొదటి అవకాశాం ఎలా వచ్చిందో ఓ మ్యాగ్‌జైన్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు నయనతార.మలయాళ దర్శకుడు సత్యన్ అంతిక్కడ్ ఓ వీక్లీ పత్రికలో నా ఫోటో చూసి పిలిపిస్తే వెళ్లాను. హీరో జయరామ్‌తో తను తెరకెక్కించబోయే సినిమాలో నటిస్తావా అని అడిగాడు.వినగానే నాకు నిజమా.. కలా అనిపించింది. నిజానికి నేను సినిమాల్లోకి వస్తానని.. వెళతానని ఎప్పుడూ అనుకోలేదు. నాకు ఈ అవకాశం వచ్చిన సంగతి అమ్మానాన్నలకు చెప్పాను. వాళ్లు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు. నీ ఇష్టం అని నాకే నిర్ణయాన్ని వదిలేశారు. సాధారణంగా అమ్మాయిలు నటిస్తామంటే చాలా మంది తల్లిదండ్రులు వద్దని చెబుతారు. సినీ పరిశ్రమ అంటే వెళ్లొద్దని చెబుతారు.అసలు ఇలా ఎందుకో నాకు అర్థం కాదు. నటన కూడా ఒక కెరీరే కదా ఈ రంగంలో మంచి పేరు సంపాందించుకున్న వాళ్లు ఎంత మంది లేరు. ఈ విషయంలో అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు? నాకు మాత్రం మా తల్లిదండ్రుల సపోర్ట్ లభించింది. అలా వాళ్ల ప్రోత్సహాంతోనే మనసిక్కరే మలయాళ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చాను. ఆ తరువాత అనతి కాలంలోనే కెరీర్‌లో పెద్ద హీరోలతో నటించే అవకాశం వచ్చింది" అంటూ చెప్పుకొచ్చారు నయనతార.




# మెగా రివ్యూ జరుపుకుంటున్న విశ్వంభర

ఇటీవలే విడుదలైన విశ్వంభర టీజర్ కొచ్చిన మిశ్రమ స్పందన ఊహించినట్టే చిరంజీవి దాకా వెళ్ళిపోయింది. విఎఫ్ఎక్స్ క్వాలిటీ మీద అధిక శాతం నెగటివ్ రెస్పాన్స్ రావడంతో సోషల్ మీడియా ట్రోలింగ్ గట్టిగానే జరిగింది. యాంటీ ఫ్యాన్స్ పనిగా కొందరు అభిమానులు సమర్ధించుకున్నప్పటికీ 5జి కాలంలో గ్రాఫిక్స్ నాణ్యతను చిన్న పిల్లాడు సైతం సులభంగా జడ్జ్ చేయగలుగుతున్నాడు. ఆది పురుష్ బాలేదనే సంగతి పక్కనపెడితే ఆన్ లైన్ పోస్ట్ మార్టం వల్లే ఎక్కువ డ్యామేజ్ జరుపుకుంది. ఇప్పుడు విశ్వంభరకు సైతం అలా జరిగే సూచనలు ఉండటంతో మెగా టీమ్ వెంటనే అలెర్టయిపోయింది. అంతర్గత సమాచారం మేరకు పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకునే పనిని చిరంజీవే స్వయంగా పర్యవేక్షిస్తున్నారట. భోళా శంకర్ డిజాస్టర్ తర్వాత అదే పనిగా ఇంత గ్యాప్ తీసుకుని, కళ్యాణ్ కృష్ణకు ఓకే చెప్పిన సినిమాను వదలుకుని మరీ విశ్వంభరకు ఓటేశారు మెగాస్టార్. అలాంటప్పుడు రాజీపడే సమస్యే ఉండదు. కానీ ఊహించని విధంగా విశ్వంభరకు ఇలాంటి టాక్ రావడంతో తనతో గతంలో పని చేసి, ఎక్కువ ర్యాపో ఉన్న ఒకరిద్దరు దర్శకులతో దీని గురించి చర్చిస్తున్నట్టు తెలిసింది. వశిష్టకు ఇబ్బంది లేకుండా ఏం చేస్తే బాగుంటుందనే దాని మీద చోటా కె నాయుడు సైతం వీటిలో పాల్గొంటున్నారట. విడుదల ఎప్పుడో మేలో అనుకుంటున్నారు కాబట్టి చేతిలో ఇంకా ఆరు నెలలకు పైగా సమయముంది. ఒకటికి పదిసార్లు అవుట్ ఫుట్ చెక్ చేసుకోవచ్చు. షూటింగ్ దాదాపు అయిపోయింది కనక టెన్షన్ లేదు. ఒక క్రమ పద్ధతి ప్రకారం అన్నీ సర్దుబాటు చేయొచ్చు. యువి బడ్జెట్ విషయంలో కాంప్రోమైజ్ అయ్యే బాపతు కానప్పటికీ ఇలా ఎందుకు జరిగిందో విశ్లేషణ చేసుకోవాలి. టీజర్ లో చూపించిన కొన్ని షాట్స్ అసలు సినిమాలో లేవని, లెన్త్ కోసం ఏఐ వాడితే అవే చేటు చేశాయని చిత్ర బృందం భావిస్తోందట. ఈ డ్యామేజ్ తగ్గాలంటే ట్రైలర్ తో సరిచేయాలి. రిలీజ్ దూరంలో ఉంది కనక వెయిటింగ్ తప్ప వేరే ఆప్షన్ లేదు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**